# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

ఏప్రియల్ , మే - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


# ఘనత

## ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును

(యోహాను12:26)"

పై లేఖన భాగాన్ని మనం శ్రద్ధగా ధ్యానించుదాం. మన ప్రభువు మాట్లాడుతున్న మాట ఏమిటంటే ఒక వ్యక్తి ప్రభువును సేవిస్తే, ప్రభువును ఆరాధిస్తే, లేక ప్రభువును వెంబడిస్తే ఆవ్యక్తిని దేవుడు ఘనపరుస్తానని సెలవిస్తున్నాడు. చాలామంది ఈరోజు సమాజములో సంఘములో వారి ఉద్యోగములో వారి వ్యాపారములో సమస్తకార్యక్రమాలలో ఘనతను కోరుకుంటున్నారు. వారివారి స్థానాలలో వారు ఉన్నప్పుడు వారిపైన ఉన్న నాయకులు వారిని ఘనపరచాలని, వారి ఉన్నత అధికారులు అందరియెదుట వారిని సన్మానించి ఘనపరచాలని బిరుదులు, అవార్డులు ఇవ్వాలని ఆ ఘనత కొరకు ప్రతిఒక్కరు ఎదురు చూస్తువుంటారు.

ఘనపరచబడాలి అనే తలంపు మనం కలిగివుండడం తప్పేమికాదు పాపమేమికాదు.  ఈలోకములో ఘనత, ఘనహీనత, హెచ్చింపు, తగ్గింపు రెండు వున్నాయి. మనఅందరి ఆశ, ఆకలి, తృష్ణ, వేధన ఏమిటంటే అన్ని విషయాల్లో మేము ఓటమిపాలుకాకుండా, అవమానము నొందకుండా ఘనపరచబడి, హెచ్చింపబడి సమాజములో సంఘములో మా ఉద్యోగములో సమస్త కార్యాల్లో మేము అందరి

యెదుట ఘనపరచబడినవారముగా ఉండాలనే తపన ఆశ మనం కలిగియుండడం చాలామంచిదే! ఈలోకములో ఉన్నతమైన ఘనతసాధించాలని ఎంతోమంది యవనస్తులు ఆటల్లోనేమి, పాటల్లోనేమి, చదువులోనేమి, సంగీతములోనేమి ఇలా ప్రతి పనిలో ప్రతిరంగములో ఉన్నతమైన ఘనత సంపాదించాలని ఆశ కలిగివున్నారు. దానికొరకు నిద్రను చంపుతూ రాత్రిపగలు ప్రయాసపడుతుంటారు. ఇది లోకములో ఉన్న సహజపద్ధతి.

కాని దేవుని వాక్యం ఏమని సెలవిస్తుందంటే **ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును.** ఒక మనుష్యుడు ఇచ్చే ఘనత వేరు, భూమ్యాకాశములను, మనుష్యులను సృష్టించి సర్వలోకాన్ని ఏక రీతిగా పరిపాలిస్తున్న మహోన్నతుడగు దేవుడు ఇచ్చే ఘనతవేరు. మనుష్యుడు ఇచ్చే ఘనతలు మట్టిలో కలిసిపోతాయి. మానవులు ఇచ్చు ఘనత మానవుడు చనిపోయినప్పుడు అవికూడా సమాధిచేయబడతాయి. లోకములో ఎన్ని ఘనతలు ఉన్నా ఎన్ని డిగ్రీలు ఉన్నా ఎంత ఉన్నతమైన ఘనతలు ఈలోకములో వున్నా మనం సమాధి చేయబడినప్పుడు ఆ ఘనతలు కూడా సమాధి చేయబడతాయి. కాని దేవుడు ఇచ్చే ఘనత ఇహపరమందు చిరస్థాయిగా నిలిచివుంటాయి. ఆ ఘనత అరిగిపోదు, ఆ ఘనత కరిగిపోదు, ఆ ఘనతవాడిపోదు యుగయుగాలు ఆఘనత నిలిచి వుంటుంది. మన ప్రభువైన యేసుక్రీస్తులవారు ఇచ్చే ఘనత యుగయుగాలు నిలిచే ఘనత, మనతండ్రి ఇచ్చే ఘనత ఎవరైతే దేవునిని సేవిస్తూవుంటారో వారిని నా తండ్రి ఘనపరుస్తాడు. సేవించుట లేక వెంబడించుట ఆయన పని చేయుట, ప్రార్థనలో, పాటలో పరిచర్యలో అన్ని విషయాలలో యుగయుగాలు శాశ్వతమైన ఘనత. ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను ఆరాధించినయెడల ఆ వ్యక్తిని నేను ఘనపరుస్తాను.

ప్రియమైన దేవుని బిడ్డలారా! మనుష్యులు ఇచ్చే ఘనత అది తాత్కాలికమైనది. అది కొద్దిరోజులకే పరిమితమైనది దానిద్వారా ఏదో కాస్త ధనం దొరుకుతుంది అంతకుమించి ఏమి దొరకదు. మనిషి సమాధి అయినప్పుడు తాను సంపాదించుకున్న ఘనతలన్ని కూడా ఆరోజుతోనే సమాధి అవుతాయి.

దేవుడు ఇచ్చే ఘనత భూమిమీదను పరలోకములో తరతరములవరకు ఉండే ఘనత. అందుకే అంటున్నాడు నీవు నన్ను సేవిస్తే నేను నిన్ను ఘనపరుస్తాను. నీ బంధువుల మధ్యలో, నీ స్నేహితుల మధ్యలో, నీ ఉద్యోగములో, నీ వ్యాపారములో, నీ ఇరుగుపొరుగువారి మధ్యలో, నీ గ్రామములో, నీ దేశములో సమస్త విషయాల్లో నీకు ఘనత దొరుకుతుంది. కారణం నీవు ఆయనను సేవిస్తున్నావు, ఆయనను వెంబడిస్తున్నావు గనుక నీకు ఘనత కలుగుతుంది. నీవు ఇక తృణీకరింపబడినవానిగా, త్రోసివేయబడినవానిగా నీవు వుండవు. నీవు ఎక్కడ ఉన్నా ఏ స్థానములో ఉన్నా నీవు ఘనపరచబడునట్లుగా దేవుడు చేస్తాడు. నీకు నీవుగా ఘనత సంపాధిస్తే అది చిరకాలం వుండదు కాని ప్రభువు నీకు ఏదైనా ఘనత ఇచ్చాడంటే అది చిరకాలమువరకు వుంటుంది. దానిని ఎవరు తీసివేయలేరు. - ప్రభువా! నేను నిన్ను సేవిస్తాను, నిన్ను వెంబడిస్తాను అని తీర్మానించుకొని ఆయనను వెంబడిస్తే ఆయన నిన్ను ఘనపరుస్తాడు. నిన్ను హెచ్చిస్తాడు, ఉన్నత శిఖరం ఎక్కిస్తాడు.

నీవు చాలారోజులనుండి ఘనపరచబడాలని ప్రయత్నం చేస్తున్నావు కాని నీ బ్రతుకు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వున్నది. దరిద్రునిగానే, దాసునిగానే, దాసురాలిగానే వుండిపోతున్నావు. అది దేవుని యొక్క చిత్తము కాదు. ఒక బానిసగా వెళ్లిన దానియేలు ఆ దేశానికి ప్రధాన మంత్రిగా మారలేదా? ఖైదీగా మారిన యోసేపు ఫరో అంతటి వానిగా మారలేదా? బానిసగా బ్రతుకుతున్న ఎస్తేరు ఆ దేశానికి మహారాణీగా మారలేదా? కారణం వీరంతా ప్రభువును సేవించినవారు, ప్రభు మార్గాలలో నడిచినవారు, ప్రభువుకు తమ జీవితాలను అప్పగించుకున్నవారు. రాత్రిపగలు దేవుని గురించి తపించి ధ్యానించినవారు, పాపము చేయడానికి అవకాశమున్నను పాపములో పడకుండా దేవున్ని సేవించినవారు, వారి భక్తి జీవితమును నమ్మకముగా కాపాడుకున్నవారు. ఆయన ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచుకున్నవారు అందుకే దేవుడు ఉన్నతమైన స్థానాలకు వారిని తీసుకువెళ్లాడు.

నీ జీవితం ఎలా ఉంది? సంవత్సరాల తరబడి అదే జీవితము

కుటుంబములో ఘనతలేదు, సమాజములో ఘనతలేదు, ఉద్యోగములో ఘనతలేదు ఘనహీనునిగానే రకరకాల సమస్యల మధ్యలో నీ జీవితాన్ని కొనసాగించడానికి కారణం ఏమిటంటే నీవు ప్రభువును సేవించడంలేదు, ప్రభును వెంబడించడం లేదు. నిన్ను దేవుడు ఘనపరచేవిధముగా నీ జీవితం మార్చుకో. నీ అన్నదమ్ములు నిన్ను ఘనపరచాలి, నీ తోబుట్టువులు నిన్ను ఘనపరచాలి, నీ బంధువులు నీ కాలనీవారు అందరు నిన్ను ఘనపరచాలి ఘనపరచాలంటే మొదట యేసయ్యను సేవించి వెంబడించినట్లయితే ఆయన తప్పకుండా నలుగురి మధ్యలో ఘనపరుస్తాడు. ఈ ఘనతను నీవు పొందకూడదని ఈ లోకసంబంధమైన దుష్టశక్తి అయిన సాతాను దేవుడు ఇచ్చే ఘనతను ఆశీర్వాదాన్ని పొందకూడదని అదే దరిద్రములో శాపములో రోగములో కన్నీళ్ల మధ్యలో బానిస బ్రతుకే నీవు బ్రతకాలని వాడు నిన్ను ప్రభును వెంబడించకుండా ప్రభు సన్నిధిలో నీవు ఆయనను ఘనపరచకుండా నిన్ను ఒక సాధారణమైన వ్యక్తిగా చేస్తున్నాడు. నీకు ఘనత రావద్దని నీవు అలాగే జీవించాలనేది సాతాను ఆలోచన. కాని నీవు అలా ఉండకూడదు దేవుడు నిన్ను ఘనపరచి ఎత్తిపట్టుకోవాలి. దేవుడు నిన్ను వున్నతమైన స్థానాలమీద నిలబెట్టాలి. అందరు నిన్ను చూసి ఘనపరచునట్లుగా నీవు ఎదగాలి.

పరిశుద్ధ గ్రంథములో జరిగిన ఒక విషయాన్ని నేను మీకు గుర్తు చేస్తాను. ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు దేశములో బానిస బ్రతుకు బ్రతుకుతున్నారు. ఒకరోజు మోషే ఫరో దగ్గరకువచ్చి ఫరోతో ఇలా అన్నాడు,

**"అతని చూచి- అరణ్యమందు నన్ను సేవించుటకై నా ప్రజలను పోనిమ్మని ఆజ్ఞాపించుటకుగాను హెబ్రీయుల దేవుడైన యెహోవా నన్ను నీ యొద్దకు పంపెను. నీవు -ఇదివరకు వినకపోతివి (నిర్గమ 7 :16)."** మా దేవున్ని ఆరాధించడానికి ఐగుప్తు విడిచి అరణ్యములోనికి వెళ్తామని మోషే చెప్పగా

ఫరో హృదయం కఠినమైనదై వారిని ఐగుపు విడిచి వెళ్లనివ్వక మా దేశములోనే మీరు బానిసలుగా ఉండి దేవున్ని సేవించాలని వారిని దేశం విడిచి వెళ్లనివ్వలేదు. మరొకసారి

**"యెహోవా మోషేతో ఇట్లనెను- నీవు ఫరోయొద్దకు వెళ్ళి అతనితో నన్ను సేవించుటకు నా జనులను పోనిమ్ము (నిర్గమ 8 : 1)."**

ఫరోహృదయం కఠినమై ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు విడిచి వెళ్ళడానికి ఒప్పుకోలేదు. ప్రభువును సేవించడానికి ప్రభుమార్గాలలో నడవడానికి సాతాను ఒప్పుకోడు. ఎందుకంటే ప్రభువును సేవిస్తే నీవు ఘనపరచబడతావని సాతాను ఓడిపోతాడని యేసయ్య పాట పాడటానికి, ప్రార్థించడానికి, ఆత్మీయకంగా ఎదగడానికి సాతాను ఒప్పుకోడు.

**"మేము అరణ్యములోనికి మూడు దినముల ప్రయాణమంత దూరముపోయి మా దేవుడైన యెహోవా మాకు సెలవిచ్చినట్లు బలి నర్పించుదుమనెను. అందుకు ఫరో - మీరు అరణ్యములో మీ దేవుడైన యెహోవాకు బలి అర్పించుటకు మిమ్మును పోనిచ్చెదను గాని దూరముపోవద్దు (నిర్గమ 8 : 27-28)."**

పై లేఖన భాగాలలో ఫరో అంటున్నాడు ఐగుప్తు దేశాన్ని విడచి మీరు దూరముగా వెళ్ళవద్దు మా దేశములోనే బానిసలుగా వుండాలి. ఇటుకలు చేయాలి, మాకు వెట్టిచాకిరి చేయాలి, మా దేశములోనే పూజించాలి, ప్రార్థించాలి మా దేశములోనే యెహోవాను కొలవాలి. మా దేశాన్ని విడిచి దూరంగా వెళ్ళవద్దు అని అంటున్నాడు ఫరో. అందుకు మోషే అంటున్నాడు మీ దేశాన్ని విడిచి మా దేవున్ని ఆరాధించడానికి వెళ్లిపోతాము. అని అంటే వెళ్ళవద్దని ఫరో అంటాడు. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులేమో వెళ్ళిపోతాం అని అంటే ఫరో వెళ్ళవద్దని అంటున్నాడు. మీరు చెప్పండి ఐగుప్తులో వుంటే దేవుడు ఆశీర్వదిస్తాడా? కానాను వెళ్ళితే ఆశీర్వదిస్తాడా? ఐగుప్తు అనగా ఈ లోకము. లోకములో ఉన్నదంతా శరీరాశ నేత్రాశ జీవపు డంబము గనుక ఈ లోకమునుండి మనం వేరై మనల్ని మనం ప్రత్యేకపరచుకొని ప్రభువును ఆరాధిస్తే ప్రభువు మనలను ఘనపరుస్తాడు.

లోకం నుండి వేరుకావాలి, లోక సాంప్రదాయాలనుండి వేరు కావాలి, లోకపు ఆశల నుండి వేరుకావాలి, లోకముతో చేతులు కలుపకూడదు, ఈలోక సంబంధమైన ఆశలు కోరికలు విడిచిపెట్టు, లోకముతో కలిసి లోకస్తులు పాపం చేసినట్లుగా వారితో కలిసి పాపం చేయకు. నీవు ఎప్పుడైతే లోకం నుండివేరై

నిన్ను నీవు ప్రత్యేకపరచుకొని ప్రభువును సేవిస్తావో ప్రభునిన్ను ఘనపరుస్తాడు. ఇక నీవు ఫరోకు బానిసవు కావు. ఎందుకంటే నీవు లోకం నుండి వేరయ్యావు. సాతాను నిన్ను లోకం నుండి వేరు కావద్దు అని అంటాడు. అదే పాపములో, శాపములో అబద్దాలు ఆడుతూ, దొంగతనాలు చేస్తూ, లంచాలు తీసుకుంటూ, సినిమాలు చూస్తూ ఇంకా రకరకాలైన పాపపు పనులు చేస్తూ ఇదిగో చర్చికి వెళ్ళు దశమభాగాలు ఇవ్వు, అంతా నమ్మకముగా చేయుకాని నా హద్దులలోనే నీవు వుండాలి, నేను చెప్పినట్లే నీవు చేయాలి, నేను తిరుగుమన్నట్లే నీవు తిరగాలి, నాకు మాత్రం నీవు దూరం కాకూడదు, పాపములో వుండి ప్రభువుని ఆరాధించు అని అంటాడు సాతాను. నాకు దూరముగా పోవద్దు, ఒక ప్రశ్న మిమ్మల్ని అడుగుతాను సాతానుకు దూరముగా వెళ్లిపోదామా? సాతానుకు దగ్గరగా ఉందామా? సాతానుకు దగ్గరగా వున్నవారు సాతానుయొక్క అపవిత్రతలో జీవిస్తారు. దేవునికి దగ్గరగా ఉన్నవారు పరిశుద్ధముగా బ్రతుకుతారు.

దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులను యెహోవాను సేవించుటకు ఐగుప్తునుండి వెళ్లనివ్వనందున ఫరోను, ఫరో ప్రజలను దేవుడు మొత్తినాడు. ఫరో మొదట అన్నాడు లోక సంబంధమైన ఆచారాలు సాంప్రదాయాలు నీవు లోకం నుండి విడిచిపెట్టి రావాలి. ఒకడు నన్ను సేవించిన యెడల, ఒకడు నన్ను ఘనపరచిన యెడల ఒకడు నాకు సమీపముగా ఉన్నయెడల నా తండ్రి అతనిని ఘనపరుచును,

**"అందుకు మోషే - మేము యెహోవాకు పండుగ ఆచరింపవలెను గనుక మా కుమారులను మా కుమార్తెలను మా మందలను మా పశువులను వెంటబెట్టుకొని మా పిన్న పెద్దలతో కూడ వెళ్ళెదమనెను. అందుకతడు యెహోవా మీకు తోడైయుండునా? నేను మిమ్మును మీ పిల్లలను పోనిచ్చెదనా? ఇదిగో మీరు దురాలోచన గలవారు. పురుషులైన మీరు మాత్రము వెళ్ళి యెహోవాను సేవించుడి (నిర్గమ 10 : 8)."**

మొదట ఫరో ఏమన్నాడు? దేశం విడిచిపోవద్దన్నాడు, రెండవదిగా పోతే పోండిగాని దూరముగా వెళ్లవద్దు అన్నాడు. మూడవదిగా మీ పశువులు, మీ స్త్రీలు, మీ పిల్లలు అందరిని ఇక్కడే వుంచి పురుషులైన మీరు మాత్రమే వెళ్ళి

దేవునిని సేవించండి, ఆరాధించండి అని అంటున్నాడు. భార్యను, పిల్లలను విడిచి అరణ్యానికి వెళ్లినప్పుడు పురుషులయొక్క మనస్సు అంతా కూడా ఐగుప్తులోనే వదిలిపెట్టివచ్చిన తన భార్య, పిల్లలమీదనే వుంటుంది గనుక పురుషులు మాత్రమే వెళ్లండి,

మీరు వెళ్లి ఆరాధించండి కాని మీ మనస్సంతా ఇంటివద్దనే, స్త్రీలమీదనే, పిల్లలమీదనే వుండాలి. మీరు దేవునికి బలి ఇవ్వండి కాని పూర్ణ మనస్సుతో బలి ఇవ్వకండి, మీ మనస్సంతా వ్యర్థమైన దానిమీద పెట్టండి. వ్యర్థమైన మనస్సుతో ఆరాధించండి. పూర్ణ హృదయముతో దేవున్ని ఆరాధించకూడదు. చాలామంది మందిరానికి వెళ్తారు కాని వారి మనస్సు వారితోపాటు రాదు. (Mind absent Body present) చివరకుచర్చికి వెళ్లినా వారి మనస్సు వారి సెల్‌ఫోన్స్ మీదనే వుంటాయి. సెల్‌ఫోన్స్‌లో వచ్చే ఫోన్‌కాల్స్‌మీద, ఛాటింగ్ మీదనే వారి మనస్సు వుంటుంది. ఒక సెల్‌ఫోన్‌నే నీవు జయించలేకపోతున్నావు సాతానును ఏవిధముగా జయిస్తావు? సాతాను అంటాడు మీరు మందిరానికి వెళ్లండి చప్పట్లు కొట్టండి, ఆరాధించండి కాని మీ మనస్సంతా సెల్‌ఫోన్‌లమీద, బంధువులమీద, ఆస్తులమీద, అంతస్తులమీద, లోక కార్యక్రమాల మీద ఇంటివద్ద సిద్దపరచిన భోజనాల మీదనే పెట్టండి.

సొదొమొ పట్టణాన్ని దేవుడు నాశనం చేస్తానని అన్నాడు. కాని దేవుడు లోతుయొక్క కుటుంబాన్ని కాపాడాలని అనుకున్నాడు. వారిని పట్టణమునుండి బయటకు రమ్మంటే వారు ఆలస్యంచేసారు. దేవుడే వారిని బలవంతముగా పట్టణములోనుండి బయటకు తీసుకువచ్చాడు. దేవుడు వారితో అన్నాడు నేను సొదొమొను నాశనము చేస్తున్నాను మీరు పొరపాటునకూడా వెనుకకు చూడకుండా ముందుకే చూస్తూ వెళ్లిపోండని అన్నాడు. పారిపోతూ పారిపోతూ ఉన్నారు కాని అందరి మనస్సంతా ముందుకే వుంది కాని లోతు భార్య మనస్సంతా వెనుకకు లాగుతూవుంది ఎందుకంటే వారు విడిచిపెట్టిన బంగారం, ఇల్లు, సంపాదించిన ఆస్తి, నగలు, వస్త్రాలు, పొలాలు, తోటలు జ్ఞాపకం వస్తున్నాయి గనుక ఇప్పుడు ఈమె మనస్సు అంతా సొదొమొమీద ఉంది. గనుక వెనుకకు తిరిగి ఉ

ప్పు స్థంభమైంది.

ఈరోజు ప్రార్థన చేస్తున్నారు, బైబిల్ చదువుతున్నారు, పాటలు పాడుతున్నారు కాని మీ మనస్సు ఎక్కడ వుంది. లోతు భార్యయొక్క మనస్సు విడిచివస్తున్న సొదొమొ మీద ఉంది. ఆత్మీయ జీవితంలో పరుగెత్తుతుంది కాని సరియైన గురిలేకుండా పరుగెత్తుతుంది. ఈ అగ్ని గంధకవర్షం నుండి రక్షింపబడాలనే వాంఛలేకుండా, దేవుడు మమ్మల్ని ఆ ప్రమాదం నుండి రక్షించాడు, మమ్మల్ని వెనుకకు చూడవద్దని దేవుడు చెప్పాడు ఇకమీదట నేను ఆ పాపపులోకంవైపు చూడను, నన్ను నేను రక్షించుకుంటాను అనే వేధన, ఆకలి తన జీవితంపట్ల ఏమాత్రం లేకుండా వెనుకకు చూసింది, ఉప్పుస్థంభముగా మారి మధ్యలోనే తనయాత్ర అర్థరహితంగా ముగిసింది.

గెహాజి తన యజమాని దగ్గరే ఉన్నాడు కాని తన మనస్సంతా నయమాను ఇస్తానన్నా కానుకలు, వస్త్రాలమీద తన మనస్సు వుంది. లోకమంతా పెంట అని నీవు గ్రహించినరోజు పరలోక మహిమను కళ్ళారా చూడగలుగుతావు. నిజముగా నీ మనస్సు ఎక్కడపెట్టి ఆరాధిస్తున్నావు. నిజముగా నీ హృదయములో దేవునికి స్థానాన్ని ఇచ్చావా?

**" ఫరో మోషేను పిలిపించి- మీరు వెళ్ళి యెహోవాను సేవించుడి. మీ మందలు మీ పశు వులు మాత్రమే ఇక్కడ ఉండవలెను, మీ బిడ్డలు మీతో వెళ్ళవచ్చుననగా (నిర్గమ 10 : 24)."**

మొదట ఫరో ఏమన్నాడు? దేశం విడిచిపోవద్దన్నాడు, రెండవదిగా పోతే పోండిగాని దూరముగా వెళ్ళవద్దు. మూడవదిగా మీ పశువులు, మీ స్త్రీలు, మీ పిల్లలు అందరిని ఇక్కడే వుంచి పురుషులైన మీరు మాత్రమే వెళ్ళి దేవునిని సేవించండి, ఆరాధించండి అని అన్నాడు, ఇప్పుడు నాలుగోసారి ఏమంటున్నాడంటే మీ భార్య పిల్లలను తీసుకొని వెళ్ళండికాని మీ పశువులు, మీ మందలు ఇక్కడే వదిలివెళ్ళండి. అని అంటున్నాడు.

అసలు దేవునిప్రజలైన ఇశ్రాయేలీయులు ఎందుకు వెళ్తున్నారంటే ప్రభువుకు బలి ఇవ్వడానికి, బలి అర్పించుటకొరకు వెళ్తున్నారు. సాతానైనా ఫరో అంటాడు- మీరు వెళ్ళండి కాని బలిపశువును తీసుకొని వెళ్ళవద్దు. బలిపశువు లేనిదే బలి

ఎలా అర్పిస్తారు? బలి అర్పించడం అంటే జీవితాన్ని సమర్పించుకొని బలియాగం అవడం. నీవు మందిరానికి వెళ్ళి వట్టిచేతులతో వెళ్ళి వట్టిచేతులతో ఇంటికి వస్తే ఏమి ఆశీర్వాదం ఉంటుంది? దేవుని మందిరానికి వెళ్ళిన నీవు బలి అర్పించి వెళ్ళాలి. బలులు చాలా రకాలుగా వున్నాయి. ప్రార్థనద్వారా బలి, పాటలద్వారా బలి, కానుక ద్వారా బలి, ఆరాధనద్వారా బలి ఈవిధముగా బలులు ఉన్నాయి. సాతాను దేవునికి  బలి ఇవ్వవద్దని అంటున్నాడు. దేవుని మందిరానికి వచ్చిన నీవు నిన్ను నీవుగా దేవునికి అర్పణచేసుకోవాలి. యేసుప్రభువు తన రక్తాన్ని కార్చి బలి పశువుగా వధింపబడ్డాడు. నీవు కూడా దేవునికి బలి పశువుగా నిన్ను నీవు అర్పించుకోవాలి. బలి పశువుగా నిన్ను నీవు అర్పించుకోవాలి. బలి అర్పించే మనస్సు సమర్పణ జీవితం నీకు వుండకూడదు అని సాతానుడు అంటున్నాడు. దేవునిచేత నీవు ఘనపరచబడాలంటే ఫరోమాటలు నీవు ఎంత మాత్రము వినక లోకం నుండి వేరై సాతానుకు దూరమై నీ మనస్సును లోక సంబంధమైనవాటిమీద పెట్టక బలి అర్పణగా దేవుని సన్నిధిలో ప్రాణార్పణముగా పోయబడితే దేవుడు నిన్ను ఘనపరుస్తాడు.

**"ఆ రాత్రివేళ ఫరో మోషే అహరోనులను పిలిపించి వారితో -మీరును ఇశ్రాయేలీయులును లేచి నా ప్రజల మధ్యనుండి బయలువెళ్ళుడి, మీరు చెప్పినట్లుపోయి యెహోవాను సేవించుడి(నిర్గమ 12 : 31-32)"**

మొదటిగా దేశం విడిచిపోవద్దు అంటున్నాడు, రెండవదిగా దూరముగా పోవద్దు అన్నాడు, మూడవదిగా మీ పశువులను, పిల్లలను, స్త్రీలను అందరిని ఇక్కడేవుంచి పురుషులను వెళ్ళమంటున్నాడు. అయిదవదిగా ఇప్పుడు ఫరో అంటున్నాడు లేచి నా ప్రజల మధ్యలోనుండి బయలుదేరండి, మీరుచెప్పినట్టు పోయి యెహోవాను సేవించండి. మీరు చెప్పినట్లు మీ పశువులను, మీ మందలను తీసికొనివెళ్ళండి అని అంటున్నాడు. అంతే కాకుండా ఐగుప్తు దేశములోనుండి ఇశ్రాయేలీయులను పంపుటకు త్వరపడి బలవంతం చేసిరి. దీని అంతటికి కారణము ఏమిటంటే ఫరో యొక్క, ఐగుప్తులోని తొలి సంతానం సంహరింపబడుట.

ప్సు

ర్వక ఆహ్వానము

ప్రియమైన దైవజనాంగమా! ప్రభువు నిన్ను ఘనపరచాలి అంటే నీ హృదయములో ప్రథమ స్థానంగా ఏవేవి ఉన్నాయో అవి అన్నియు సంహరింపబడితే ప్రభువు నిన్ను ఘనపరుస్తాడు. నీ హృదయములో ప్రథమ స్థానము దేనికి ఉంది? ఈలోకానికి ఉందా? లేదా దేవునికి వుందా? హృదయములో దేవునికి మొదటి స్థానం ఇవ్వగలిగినవారే దేవున్ని సేవించగలరు. దేవున్ని సేవించిన వారిని మాత్రమే ఆయన తప్పకుండా ఘనపరుస్తాడు.

3వ బ్యాచ్

నిస్సీ

# బైబిల్ సెమినార్

## 2018 జూలై 1వ తేదీ నుండి 31 వ తేది వరకు

స్థలము : **నిస్సీ ప్రార్థన మందిరము నిర్మల్**

భోదించువారు: **పరిశుద్ధాత్మ దేవుడు**

వివరములకు మరియు అప్లికేషన్ ఫారములకు సంప్రదించవలసిన మా చిరునామా

**నిస్సీ మినిస్ట్రీస్, నిర్మల్**

మావెబ్సైట్: www.nissiministries.co.in

గమనిక

- **ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.**
- **మీ యొక్క సంవత్సరపు చందాను రెన్యూవల్ చేయగలరు**
- **మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు 9390011485 - S.M.S చేసినచో మీకు పత్రిక పంపించబడును.**
- **లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.**
- **ఈ పత్రిక క్రమముగా నడుచునట్లు ప్రార్థించండి**

| | |
|---|---|
| ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ అడ్రస్సుకు పంపగలరు | M.Jayaraju<br>SBI-Bank Branch: Nirmal<br>A/c No: 31665876753 IFSC Code: SBIN0006405 |

31 రోజులు మాత్రమే

3వ బ్యాచ్

నిస్సీ

# 2018 - బైబిల్ సెమినార్

జూలై నెల 1 నుండి 31 వరకు

## దరఖాస్తు ఫారము

పేరు:.................................................................................

వయస్సు:.................................................................................

ఊరు :.................................................................................

చిరునామా:.................................................................................

.................................................................................

Photo

మీ సంస్థ/ సంఘంపేరు:.................................................................................

ఫోన్ నం:.................................................................................

సంఘములో మీ స్థానం? (దయచేసి మీకు సంబంధించిన బాక్సును టిక్ చేయండి)

☐ సంఘకాపరి ☐ సువార్తికులు ☐ బైబిల్ స్కూల్ టీచర్ ☐ సంఘపెద్ద ☐ విశ్వాసి

☐ వివాహితులు ☐ అవివాహితులు

ఈ బైబిల్ సెమినార్‌లో పాల్గొనదలచినవారు

**దయచేసి గమనించండి!**

1. జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగును. కావున ఉదయం 9గం॥ల లోపు సదస్సులోచేరవలయును.
2. దేశవిదేశాలలో వాడబడుతున్న గొప్ప దైవజనుల ద్వారా ఈ తరగతులు నిర్వహించబడును.
3. బైబిల్, నోట్‌బుక్, పెన్ను, బెడ్‌షీట్, దుస్తులు కావలసిన వస్తువులను తీసుకొని రావలయును
4. సామాన్య ఉచితవసతి కల్పించబడును
5. సాధారణ భోజన వసతి కలదు.
6. ఈ సదస్సులో పాల్గొనే ప్రతి ఒక్కరు అన్ని తరగతులకు హాజరు కావలయును. అన్ని సెక్షన్స్‌కు హాజరైనవారికి మాత్రమే సర్టిఫికేట్స్ ఇవ్వబడును
7. సదస్సు చివరిలో పరీక్ష నిర్వహించబడును. గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులు ఇవ్వబడును.
8. రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 500/- అప్లికేషన్ ఫారమ్‌తో పాటు చెల్లించవలెను.
9. అప్లికేషన్స్ స్వీకరించడానికి చివరితేదీ జూన్ 20.
10. దయచేసి పిల్లలను ఈ సదస్సులోనికి తీసికొని రావలదు.

దరఖాస్తుదారుని సంతకం :

______________________

పూర్తి చేసిన అప్లికేషన్ ఫారమ్‌ను ఈ అడ్రస్సుకు పంపించవలెను

**నిస్సీ మినిస్ట్రీస్,** H No:1-3-132/A6, **శాస్త్రీనగర్, జిల్లా: నిర్మల్, పిన్ : 504106.**

మా ఫోన్ నంబర్స్ :08734-240147, 9390011485, 7075179714,

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**